


# మనం

చిత్తూరు। తిరుపతి

సోమవారం 9 మార్చి 2026

4 పేజీలు





### మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం, ఆనందం అనే మూడు అంశాలు ఉంటే

# కుటుంబం, సమాజం మరింత బలపడుతుంది





- మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం
- : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్
- మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, మార్చి 8:మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మౌర్య తదితరులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సాధికారత, అభివృద్ధి మరియు సమాజంలో వారి పాత్రను గుర్తించి గౌరవించేందుకు మహిళా దినోత్సవం ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల జీవితంలో ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం, ఆనందం అనే మూడు అంశాలు ఎంతో ముఖ్యమని, ఇవి ఉంటే కుటుంబం మరియు సమాజం మరింత బలపడుతుందని అన్నారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య సేవలు, టీకాలు అందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరంలో జిల్లాలో 15 వేలకుపైగా ప్రసవాలు ఉచితంగా నిర్వహించబడినట్లు చెప్పారు. బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్ పీవీ వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లా డుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గతంలో మహిళలు ఇంటి పనులకు మాత్రమే పరిమితమై ఉండగా, నేడు విద్య, వైద్యం, పరిపాలన, సాంకేతిక రంగాలు సహా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా, కొన్నిచోట్ల మరింత ప్రతిభ కనబరుస్తూ దేశానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారని పేర్కొన్నారు.హిళలు ఇంజినీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు, పోలీసు అధికారులు, పైలట్లు వంటి అనేక రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఎన్ డీఏ కూటమి ప్రభుత్వం మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మౌర్య మాట్లాడుతూ.. మహిళా హక్కులపై అవగాహన పెంచడం మరియు మహిళా సాధికారత సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మహిళలకు సమాజంలో అవకాశాలు, మద్దతు కల్పిస్తే వారు మరింత శక్తివంతంగా ఎదుగుతారని పేర్కొన్నారు.అలాగే మహిళల ఎదుగుదలలో మహిళలే మహిళలకు మద్దతుగా నిలవాలని సూచిస్తూ, ప్రతి మహిళ "థింక్ బిగ్,డ్రీమ్ బిగ్,బిలీవ్ బిగ్, అచీవ్ బిగ్" అనే సంకల్పంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకా ష్ రెడ్డి, పనబాక లక్ష్మి, డిప్యూటీ మేయర్ మునికృష్ణ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, రాష్ట్ర ఎస్ సి సెల్ డైరెక్టర్ కుమారి, హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, క్లీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ ప్రవంతి తదితరులు మాట్లాడుతూ మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా 14,604 సంఘాలకు చెందిన 2,23,260 మంది మహిళా సభ్యులకు ₹2,616 కోట్ల 22 లక్షల రూపాయల రుణాలను మెగా చెక్కుల రూపంలో అందజేశారు. అలాగే 270 మంది ఎస్సీ మహిళలకు ఉన్నతి, పీఎం అజయ్, ఏపీఎస్ సీసీఎఫ్ సీ ద్వారా సబ్సిడీతో కూడిన ₹4 కోట్ల 44 లక్షల 50 వేల రూపాయల రుణాలను మెగా చెక్కుల రూపంలో అందజేశారు.నంతరం యూనివ ర్సిటీ ఆవరణంలో డి ఆర్ డి ఏ, మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్, మహిళా పోలీసు వారు ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పీడీ, ఐసిడిఎస్ పీడీ, డీఈఓ, మెప్మా పీడీ, జీఎం ఇండస్ట్రీస్, ఎల్ డీఎం, డిప్యూటీ కమిషనర్, జిల్లా అధికారులు, మహిళా పోలీసులు, ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు...



## కేశఖండన కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

తిరుపతి రూరల్ మార్చి 8 మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం పేరూరుకు చెందిన తమ సమీప బంధువు బుర్రి పురుషోత్తంరెడ్డి ఇంట ఆదివారం జరిగిన కేశఖండన కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ ఆర్ సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పాల్గొన్నారు. గ్రామంలోని మునీశ్వర స్వామి గుడి వద్ద జరిగిన ఆ కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఇంటి వద్ద జరిగిన విందులో పాలు పంచుకున్నారు. అనంతరం చిన్నారి గగన్ రెడ్డిని ఎత్తుకున్న చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆ చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు స్థానిక నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## టీటీడీకి రూ.70 లక్షలు విరాళం

తిరుమల, మార్చి 08,మనం న్యూస్:విశాఖపట్నంకు చెందిన ఎన్ఆర్ఐలు త్రిపురనేని వెంకటరత్నం, శ్రీమతి మాధురి దంపతులు ఆదివారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.50 లక్షలు విరాళంగా అందించారు.అదేవిధంగా ఆయన కుమారులు త్రిపురనేని విజయ్, త్రిపురనేని వినయ్ లు కూడా శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు చెరో రూ.10 లక్షలు విరాళంగా అందించారు.ఈ మేరకు దాతల ప్రతినిధి పొట్లూరి నరసింహారావు తిరుమలలోని అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

### ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో

# 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు ప్రారంభం




తిరుమల,మార్చి 08,మనం న్యూస్:తిరుమలలోని ధర్మగిరి వేద విజ్ఞాన పీఠంలో 29వ శ్రీవేంకటేశ్వర వేద శాస్త్ర ఆగమ విద్వత్ సదస్సు ఆదివారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది.ఈ సదస్సు 13వ తేది వరకు ఆరు రోజుల పాటు పండితుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. శ్రీవారి దివ్యానుగ్రహంతో భారతదేశ వ్యాప్తంగా ఉన్న వేద, శాస్త్ర, ఆగమ, స్మార్త, ప్రబంధ పండితులను గుర్తించి, వారిని టీటీడీ పక్షాన పరీక్షించి, నగదు, శాలువా, విజయ పత్రికను అందించి గౌరవించేందుకు గాను 1969 సంవత్సరంలో శ్రీవేంకటేశ్వర వేద, శాస్త్ర, ఆగమ, విద్వత్ సదస్సును ప్రారంభించడం జరిగింది. 2020 వరకు 28 పర్యాయాలు జయప్రదంగా జరుపబడింది. నాటి నుండి నేటి వరకు వివిధ వైదిక విద్యలలో సుమారు నాలుగు వేల మంది పరీక్షలనిచ్చి ఈ సదస్సులో ఉత్తీర్ణులయ్యారు. ఈసారి సదస్సుకు దేశవ్యాప్తంగా 800 మందికి పైగా అభ్యర్థులు సదస్సుకు హాజరవుతున్నారు. వారిని పరీక్షించుటకు 100 మందికి పైగా సుప్రసిద్ధ పండితులు పరిక్షాధికారులుగా అభ్యర్థులను పరీక్షించనున్నారు.ఈ కార్యక్రమ ప్రారంభ సభలో తిరుమల చిన్న జీయర్ స్వామి, మైసూరు దత్తపీఠం ఉత్తరాధికారి దత్త విజయానందతీర్థ స్వామీజీలు హాజరై అభ్యర్థులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు.ఈ కార్యక్రమంలో వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కుప్పా శివ సుబ్రహ్మణ్య అవధాని, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యలయం ఉప కులపతి ఆచార్య జి.ఎస్.ఆర్.కృష్ణమూర్తి,ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఉప కులపతి రాణి సదాశివమూర్తి, ఇతర పండితులు పాల్గొన్నారు.



### అంతర్జాతీయ మహిళా దినోత్సవంతో

## 'బాల్య వివాహ విముక్తి రథం'....

- 100 రోజుల ప్రచార కార్యక్రమం ముగింపు విజయవంతం...
- .బాల్య వివాహ రహిత సమాజమే లక్ష్యం...

రేణిగుంట మనం మార్చి 8: భారత ప్రభుత్వం మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మరియు జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ వారు ప్రారంభించిన 100 రోజుల ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ ద్వారా ప్రారంభించిన 'బాల్య వివాహ విముక్తి రథం' తిరుపతి జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలు, గిరిజన గ్రామాలు మరియు పట్టణాల్లో తిరుగుతూ బాల్య వివాహాలపై అవగాహన కల్పించింది.ఈ 100 రోజుల అవగాహన కార్యక్రమం ముగింపు సందర్భంగా తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామంలో గ్రామస్తులు కొవ్వొత్తులు వెలిగించి వారి యొక్క స్పందన మరియు మద్దతు తెలియజేశారు. శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్ కాలనీలో ఏ పి డబ్ల్యూ ఆర్ ఎస్ గర్ల్స్ హాస్టల్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రగతి సంస్థ డైరెక్టర్ శ్రీ కె.వి. రమణ మాట్లాడుతూ ప్రగతి సంస్థ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ నెట్ వర్క్ లో భాగస్వామి సంస్థ."తిరుపతి ఎంపీ గురుమూర్తి ఈ 100 రోజుల అవగాహన కార్యక్రమం కు మద్దతు తెలిపి, పార్లమెంటు లో బాల్యవివాహాల నిర్మూలన చట్టం పూర్తి స్థాయి అమలుకు కు ప్రయత్నిస్తామనడం సంతోషదాయకం, ఇది కేవలం ఒక ప్రయాణం మాత్రమే కాదు, సమాజంలో మార్పు తీసుకువచ్చే ఉద్యమం. బాల్య వివాహం ఒక సామాజిక రుగ్మతే కాదు పెళ్లి పేరుతో జరిగే చిన్నారిపై అత్యాచారం. ఇది చట్టం ప్రకారం నేరం. బాల్య వివాహం ఒక అమ్మాయి భవిష్యత్తును నాశనం చేసి, ఆమెను పోషకాహార లోపం, అక్షరాస్యత లేకపోవడం మరియు పేదరికం అనే చీకటి కోణం లోకి నెడుతుంది" అన్నారు.ప్రభుత్వం, ప్రజలు, ప్రజాసంఘాలు, ఎన్ జీ ఓ లు మరియు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ ప్రచారం ఒక ప్రజా ఉద్యమంగా మారిందని ఆయన తెలిపారు. అందరి సహకారంతో బాల్య వివాహాలు లేని తిరుపతి జిల్లా లక్ష్యం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ క్యాంపెయిన్ ద్వారా ప్రజల నుంచి వచ్చిన మంచి స్పందన చూస్తే త్వరలోనే బాల్య వివాహాల లేని తిరుపతి జిల్లా మరియు బాల్య వివాహాల లేని భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని నమ్మకం కలుగుతోంది అన్నారు.'బాల్య వివాహ ముక్తి రథం' కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, దేవాలయ పూజారులు, చర్చ్ పాస్టర్లు, మసీదు మౌళీలు, హజరత్ లు మరియు వివిధ మత పెద్దలు పాల్గొని బాల్య వివాహాలు చేయకూడదని ప్రతిజ్ఞ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యకమాన్ని విస్తృతంగా ప్రచారం చేసిన పత్రికా మిత్రులకు మరియు క్యాంపెయిన్ లో పాల్గొన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర రావు, వార్డెన్ విజయలక్ష్మి ప్రగతి సంస్థ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ రాజా రెడ్డి, సిబ్బంది కోటయ్య, లత, మోహన్ పాల్గొన్నారు.

# స్త్రీలను గౌరవించడం మన సంప్రదాయం




- జగన్నాదం ప్రకాశం పార్కులో మహిళా కళాకారులతో సందడి
- 200 మంది మహిళలకు చీరలు జాకెట్ల గాజులు, పసుపు కుంకమ బొందారం లు పంపిణీ



తిరుపతి, మార్చి 8 మనం న్యూస్ : స్త్రీలను గౌరవించడం మన దేశ సంప్రదాయమని టిడిపి బీసీ నాయకులు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి జగన్నాథం అన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ లో ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవారి భక్తులు జగన్నాథం మాట్లాడుతూ ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మన చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలోని పలు రంగాలలోని మహిళలను కొంతమందిని ఎన్నుకొని వారిని సాంప్రదాయ పద్ధతిలో సన్మానించాలన్న సంకల్పంతో పలు రంగాలలోని మహిళల వారు చేసేటువంటి వృత్తి పట్ల శ్రద్ధ సేవాభావంతో పని చేస్తున్నటువంటి వారిని కొనియాడుతూ అందరికీ వాళ్ల జీవితాలు ఉదాహరణగా తీసుకుని మెలగాతారు అన్న ఉద్దేశంతో దుశ్యాలవాలతో సన్మానించడం జరిగింది. అలాగే స్థానిక పార్కులో యోగా బృందం వారికి వాకర్స్ కు స్థానిక మహిళలకు 200 మందికి చిరా జాకెట్టు పసుపు కుంకుమ బొందారం తో పాటు , ఒక వాటర్ బాటిల్లను గిఫ్ట్ గా అందివ్వడం జరిగిందన్నారు.. ఈ సందర్భంగా వారాహి డెవలపర్స్ అధినేత బాబ్జి రాయల్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ముందుండాలలో సంకల్పంతో తమ వారాహి డెవలపర్స్ సంస్థలో మహిళలందరూ సమాజంలో తన కుటుంబంలో గౌరవంగా బ్రతకాలి అని అందరికీ తమ సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని అలాగే ఈ ప్రపంచ మహిళా దినోత్సవ కార్యక్రమం సందర్భంగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నామని భవిష్యత్తులో కూడా మహిళల పట్ల గౌరవభావంతో ఇలాంటి సహాయ సహకారాలు చేయడంలో మా వారాహి డెవలపర్స్ సంస్థ ముందుంటుందని తెలియజేస్తున్నా మన్నారు . ఈ కార్యక్రమంలో చెర్లోపల్లి కోలాట బృందం వారిని అలాగే మహిళా కళాకారులను సన్మానించి సాంప్రదాయ పద్ధతిలో చీర జాకెట్టు,పసుపు కుంకుమ,బొందారం ఉన్నటువంటి బ్యాగులను అందించారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ వెంకట్ రెడ్డి, గోపి, చంద్రకాంత్, లక్ష్మీపతి, సంకల్ప డైరెక్టర్ సోమేశ్వర్ బండ్ల, వారాహి డెవలపర్స్ అధినేత బాబ్జి రాయల్ , వరహి డెవలపర్స్ కార్యాలయ సిబ్బంది డైరెక్టర్ సునీల్, సునీల్ మరియు మహిళలు, మహిళా నాయకురాలు రాజేశ్వరి మరియు యోగా బృందం వాకర్స్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తోంది

- ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన
- చదువులు పూర్తిచేసినా కాలేజీల్లో మగ్గుతున్న సర్టిఫికేట్లు
- రెండేళ్లు గడుస్తున్నా అమలుకు నోచుకోని నిరుద్యోగ భృతి
- విద్యార్థి నేతల ఆత్మీయ సమావేశంలో చెవిరెడ్డి హర్షిత్రెడ్డి




తిరుపతి రూరల్ మార్చి 8 మనం న్యూస్: కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తరువాత పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తోంది.. కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యంకు మేలు జరిగేలా ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది.. ఫీజు రీయంబర్స్ మెంట్ చెల్లించకుండా విద్యార్థులు, వారి తల్లిదండ్రులను ఆర్థికంగా ఇబ్బంది పెడుతోంది.. కాలేజీలకు కట్టాల్సిన ఫీజు కట్టలేక చదువు పూర్తయినా సర్టిఫికేట్లు చేతికి రాక విద్యార్థులు రోడ్డున పడ్డారు. నిరుద్యోగ భృతి ఎక్కడా అమలు కావడం లేదు." అంటూ రాష్ట్ర వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు చేశారు. తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలోని చంద్రగిరి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాల విద్యార్థి విభాగం నేతలతో దివారం ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, ప్రతి ఏటా జనవరి మాసంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఇంటికి ఒక ఉద్యోగం ఇచ్చి ఆదుకుంటామని వాగ్దానాలు ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు రెండేళ్లు గడచినా ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. ఉన్నత చదువు పూర్తయిన తరువాత ఉద్యోగం వచ్చేంత వరకు ప్రతి నెలా 3 వేలు ఇస్తామని చెప్పిన మాటకు కట్టుబడి వెంటనే అమలు చేయాలని, ఈ రెండేళ్ల పాటు ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతిని కూడా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు తీర్చకపోవడంతో కార్పొరేట్ కాలేజీల యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి పెంచుతోందని, ఆ విషయం వారి తల్లి దండ్రులకు చెప్పలేక, కాలేజీలకు వెళ్లలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన చెందారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం యువతను వాడుకుని అధికారంలోకి వచ్చాక వారిని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ఫీజు బకాయిలు పట్ల ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులను ఆదుకోవాలని కోరారు. గతంలో మెడికల్ కాలేజీలను ప్రయివేటు పరం చేయాలని చూస్తే వైఎస్ఆర్సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేసిన పోరాటాలు, పార్టీ అధినేత జగన్మోహన్రెడ్డి చేసిన హెచ్చరికలతో ఆ ప్రక్రియ ఆగినప్పటికీ మెడికల్ కాలేజీల భవన నిర్మాణాలను పూర్తి చేయడంలో ప్రభుత్వం ముందుకు రాలేదన్నారు. ఆ విషయంలో పేద విద్యార్థులకు తీరని అన్యాయమే జరిగిందని, డాక్టర్ కావాలనుకునే పేదవారి కల తీరలేదన్నారు.

### ఆయన కొడుకు ఒక్కరికే జాబు

బాబు వస్తే.. జాబు గ్యారంటీ అన్నారు.. నిజమే చంద్రబాబు సీఎం అయ్యాక ఆయన కొడుకు నారా లోకేష్ ఒక్కరికే విద్యాశాఖా మంత్రిగా జాబు వచ్చింది తప్ప రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులకు మాత్రం ఒక్క జాబు కూడా రాలేదని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. విద్యార్థులను అన్ని విధాలుగా మోసం చేసి కాలం గడుపుతున్న ప్రభుత్వంపై యుద్ధం చేయకతప్పదన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేలా పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు పెట్టి వేదింపులకు గురిచేస్తోందని, ఎన్ని కేసులు పెట్టినా భయపడాల్సిన పనిలేదని, జగనన్న స్ఫూర్తితో ప్రతి ఒక్కరు ముందుకు వెళ్లాలని పిలునిచ్చారు.

### దేశం గర్వించేలా ప్రభుత్వ ఉద్యోగాలు

గత ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన మూడు నెలల్లో రాష్ట్ర వ్యాప్తంగా 1,26,728 సచివాలయ ఉద్యోగాలను అందించి భారత దేశం గర్వించేలా చేశారన్నారు. ఆ ఉద్యోగాలు కూడా ఎక్కడా ఒక్క రూపాయి అవినీతి జరగకుండా ప్రతిభ వున్న వారికే అవకాశం కలిగించేలా చేశారన్నారు. ఏక కాలంలో అంత పెద్ద మొత్తంలో ఉద్యోగ అవకాశాలు కల్పించి దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టించారన్నారు. చివరగా జగనన్న నాయకత్వంలో ప్రభుత్వ తప్పిదాలను ఎండగడుతూ విద్యార్థి సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుంచి వచ్చిన వైఎస్ఆర్సీపీ విద్యార్థి సంఘం అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు మాట్లాడారు.

### విద్యార్థి నేతలందరికీ ఆత్మీయ విందు

వైఎస్ఆర్సీపీ విద్యార్థి విభాగం నేతలు అందరికీ ఆత్మీయ సమావేశం ముగిసిన తరువాత ఆత్మీయ విందును ఏర్పాటు చేశారు. మూడు జిల్లాల నుంచి వచ్చిన విద్యార్థి విభాగం నేతలు అందరితో ఆప్యాయం మాట్లాడిన చెవిరెడ్డి హర్షిత్రెడ్డి దగ్గరుండి భోజనం వడ్డించి వారితో కలసి విందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో విద్యార్థి విభాగం నుంచి రాష్ట్ర కమిటీ సభ్యులు ఓబుల్రెడ్డి, చక్రదర్, కల్యాణ్ భరత్, జబీర్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కిషోర్రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దినేష్, అజిత్కుమార్, సుదీర్రెడ్డి, నరేష్బాబు, వేణురెడ్డి, వీరమని, యుగందర్, మునిశేఖర్, పార్ధసారథి, నియోజకవర్గాల అధ్యక్షులు చెంగల్రెడ్డి, స్వరూప్, లోకేష్, సురేష్, హరిబాబు, మునిలతో పాటు పలువురు మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

## సోమవారం జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

- జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, మార్చి 8 మనం న్యూస్ : జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్ కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీ లు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జీవో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. సోమవారం తిరుపతి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## మహిళలకు ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం, ఆనందం అనే మూడు అంశాలు ఉంటే

# కుటుంబం, సమాజం మరింత బలపడుతుంది







- మహిళల సాధికారతతోనే సమాజ అభివృద్ధి సాధ్యం
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్
- ప్రతి మహిళ తన శక్తి సామర్థ్యాలను గుర్తించి కుటుంబంతో పాటు సమాజం, దేశ అభివృద్ధికి తోడ్పడాలి
- మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయి: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

తిరుపతి, మార్చి 8 మనం న్యూస్:మహిళల సాధికారత తోనే సమాజ అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం స్థానిక శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ మౌర్య తదితరులతో కలిసి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల సాధికారత, అభివృద్ధి మరియు సమాజంలో వారి పాత్రను గుర్తించి గౌరవించేందుకు మహిళా దినోత్సవం ఒక ముఖ్యమైన సందర్భంగా నిలుస్తుందని తెలిపారు. మహిళలు కుటుంబం మరియు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. మహిళల జీవితంలో ఆర్థిక స్వేచ్ఛ, ఆరోగ్యం, ఆనందం అనే మూడు అంశాలు ఎంతో ముఖ్యమని, ఇవి ఉంటే కుటుంబం మరియు సమాజం మరింత బలపడుతుందని అన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా లక్షపతి దీదీ కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా బలపరచడం జరుగుతుందని చెప్పారు. తిరుపతి జిల్లాలో సుమారు 1.60 లక్షల లక్షపతి దీదీలు ఉన్నారని పేర్కొన్నారు. డిఆర్డిఏ, మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఆర్థిక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబంలో ఒక మహిళా పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే లక్ష్యంతో కార్యక్రమాలు చేపడుతున్నదని చెప్పారు. గత ఏడాదిలో జిల్లాలో 10 వేలకుపైగా మహిళా పారిశ్రామికవేత్తలు తయారయ్యారని వెల్లడించారు. మహిళలు చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి నెలకు 50–60 వేల వరకు ఆదాయం పొందుతున్న ఉదాహరణలు ఉన్నాయని తెలిపారు.జిల్లాలో డిఆర్డిఏ, మెప్మా ఆధ్వర్యంలో 14,600 స్వయం సహాయక సంఘాలు ఉండగా, వాటిలో రెండు లక్షలకుపైగా మహిళలు సభ్యులుగా ఉన్నారని చెప్పారు. గత 11 నెలల్లోనే సుమారు 2,600 కోట్లకు పైగా రుణాలు మహిళా సంఘాలకు అందించామని తెలిపారు.మహిళల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. దీపం పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు అందించడం వల్ల మహిళల ఆరోగ్యం మెరుగుపడిందన్నారు. తిరుపతి జిల్లాలో 10 లక్షల 88 వేల కుటుంబాలకు ఈ పథకం ప్రయోజనం అందుతున్నట్లు చెప్పారు.అదేవిధంగా మహిళల సౌకర్యం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి నెల సుమారు 28 లక్షల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగిస్తున్నారని చెప్పారు. పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు 1 కోటి 85 లక్షల ప్రయాణాలు జరిగాయని, దీనివల్ల మహిళలు 67 కోట్లకు పైగా ఆదా చేసుకున్నారని తెలిపారు.మహిళల ఆరోగ్య రక్షణ కోసం గర్భిణీ స్త్రీలకు ఉచిత వైద్య సేవలు, టీకాలు అందిస్తున్నామని తెలిపారు. గత సంవత్సరంలో జిల్లాలో 15 వేలకుపైగా ప్రసవాలు ఉచితంగా నిర్వహించబడినట్లు చెప్పారు. బాలికల ఆరోగ్య రక్షణ కోసం హెచ్ పీవీ వ్యాక్సిన్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా మరింత ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ పురోగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. గతంలో మహిళలు ఇంటి పనులకు మాత్రమే పరిమితమై ఉండగా, నేడు విద్య, వైద్యం, పరిపాలన, సాంకేతిక రంగాలు సహా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా, కొన్నిచోట్ల మరింత ప్రతిభ కనబరుస్తూ దేశానికి గౌరవాన్ని తెచ్చిపెడుతున్నారని పేర్కొన్నారు.

మహిళలు ఇంజినీర్లు, డాక్టర్లు, కలెక్టర్లు, పోలీసు అధికారులు, పైలట్లు వంటి అనేక రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుతున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయని చెప్పారు. ఎన్ డీఏ కూటమి ప్రభుత్వం మహిళలకు రాజకీయాల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మహిళా రిజర్వేషన్ బిల్లును తీసుకొచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించడం ద్వారా మహిళల రాజకీయ భాగస్వామ్యాన్ని పెంచుతున్నామని అన్నారు.

ప్రతి మహిళ తన శక్తి సామర్థ్యాలను గుర్తించి కుటుంబంతో పాటు సమాజం, దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. మహిళల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకారం అందిస్తోందని తెలిపారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మౌర్య మాట్లాడుతూ..మహిళా హక్కులపై అవగాహన పెంచడం మరియు మహిళా సాధికారత సాధించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. మహిళలకు సమాజంలో అవకాశాలు, మద్దతు కల్పిస్తే వారు మరింత శక్తివంతంగా ఎదుగుతారని పేర్కొన్నారు.




## ఆరోగ్యమే మహా భాగ్యం

## ఆరోగ్యం ఉంటేనే ఆనందంగా జీవించగలం

- తెలిపిన శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి

శ్రీకాళహస్తి, మార్చి8,మనం న్యూస్: మహిళా దినోత్సవం మరియు రంజన్ మాసం సందర్భంగా శ్రీకాళహస్తి పట్నంలోని పానగల్ లో జుమ్లేషా పీర్ దర్గా ఆవరణలో తిరుపతి డిఎన్ఆర్ మల్టీస్పెషాలిటి హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి మరియు కార్యక్రమం స్పాన్సర్ వి నాగేశ్వరరావు, డిఎన్ఆర్ హాస్పిటల్ డాక్టర్ జెనీఫర్ జనరల్ మెడిసిన్, హాస్పిటల్ పిఆర్వోలు శివశంకర్, సాయి మోహన్ రెడ్డి, యుగంధర్ బాబు, సిస్టర్లు స్వప్న, జయశ్రీ, మౌనిక, ఫార్మసిస్ట్ వెంకటేష్ మరియు దర్గా నిర్వాహకులు సయ్యద్ అహ్మద్, బాబా ఫరీద్, జమ్రుద్దీన్ , మహమ్మద్ అన్సర్.... మొదలైన వారు పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో అధికంగా మహిళలు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.శ్రీకాళహస్తి డిఎస్పి మాట్లాడుతూ.... ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఆరోగ్యమే మహా భాగ్యం అని పెద్దలు చెప్పిన మాటను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. మనిషి జీవితంలో ధనం, ఆస్తులు ఎంత ఉన్నా ఆరోగ్యం లేకపోతే వాటికి విలువ ఉండదు. అందుకే ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలి.సమయానికి ఆహారం తీసుకోవడం, ప్రతిరోజూ వ్యాయామం చేయడం, పరిశుభ్రత పాటించడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని సాధించవచ్చు. అలాగే తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి నివారించుకోవచ్చు.

## గంజాయి ముఠాలపై పోలీసుల ఉక్కుపాదం





వరదయ్యపాలెం, మార్చి8,మనం న్యూస్: వరదయ్యపాలెం, సత్యవేడు మండలాలను గంజాయి రహిత ప్రాంతాలుగా మార్చే లక్ష్యంతో పోలీసులు గంజాయి ముఠాలపై ఉక్కు పాదం మోపుతున్నారు. వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున నాయుడు ఆధ్వర్యంలో వారం రోజుల వ్యవధిలోనే గంజాయి కేసుల్లో దాదాపు 11 మందిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించగా, సత్యవేడు ఎస్సై సాయినాథ్ చౌదరి కూడా మండలంలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి జల్లెడ పడుతున్నారు. పక్క నియోజకవర్గాల నుంచి రహస్యంగా గంజాయి తరలించి యువత, విద్యార్థులు మరియు పరిశ్రమల కార్మికులను లక్ష్యంగా చేసుకుని అక్రమంగా అమ్మకాల ద్వారా లాభాలు పొందుతున్న ముఠాలను పూర్తిగా అరికట్టేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ పర్యవేక్షణలో సీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. యువత మత్తు బారిన పడకుండా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై నిఘా పెట్టాలని, గంజాయి రవాణా లేదా విక్రయాలపై ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని హెచ్చరిస్తూ, ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సైలు స్పష్టం చేశారు.

## మహిళా పాడి రైతులకు సత్కారం.



పీలేరు మార్చి 8 మనం న్యూస్: పీలేరులో మహిళా పాడి రైతులను సన్మాన, సత్కారాలు లభించాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక హెరిటేజ్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ లో మేనేజర్ శివకుమార్ మహిళా పాడి రైతులు, మహిళా సిబ్బందికి శాలువాలు కప్పి స్వీట్స్ అందించి గౌరవంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన అన్నారు. కుటుంబ ఆర్థికాభివృద్ధికి మహిళా రైతులు చేస్తున్న కృషి అభినందనీయమని చెప్పారు. మహిళలు స్వయంఉపాధిద్వారా కుటుంబాలకు ఆదర్శంగా నిలుస్తూ, సమాజ అభివృద్ధికి దోహదపడుతున్నారని ఆయన కొనియాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పాడి రైతులను గౌరవించడం ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ స్వరణ్ రాజ్ నాయక్, హెరిటేజ్ ఉద్యోగులు, సిబ్బంది, పలువురు మహిళా పాడి రైతులు పాల్గొనితమఆనందాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమం ఆద్యాంతం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

## వినాయకస్వామిదేవస్థానం

## నిత్య అన్నదానం ట్రస్ట్ రూ .10,00,000 విరాళం

- దాత అచ్చయ్ గోపీనాథ్



పూతలపట్టు కాణిపాకం మార్చి 8 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి నిత్య అన్నదాన ట్రస్టుకు బెంగళూరుకు చెందిన భక్తుడు అచ్చయ్ గోపీనాథ్ 10,00,000 రూపాయల చెక్కును ఆలయ ఏఈఓ రవీంద్రబాబు చేతుల మీదుగా ఆదివారం అందించారుకుటుంబ సభ్యులు, బెంగళూరు వాస్తవ్యులు, వీరికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ రవి, బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కనుమలో గంగమ్మ తల్లి జాతర పూజా కార్యక్రమంలో పాల్గొన్న నిస్సార్ అహమ్మద్...



మదనపల్లె, మార్చి 8,మనం న్యూస్: మదనపల్లె ప్రజల కొంగు బంగారంగా విరాజిల్లుతున్న కనుమలో గంగమ్మ జాతర ఏటా వైభవంగా జరుగుతుందని, అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తోందని వైయస్సార్ సిపి సమన్వయ కర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.మదనపల్లె రూరల్ బసినికొండ పంచాయతీలో వెలసిన శ్రీ కనుమలో గంగమ్మ తల్లి జాతర మహోత్సవం శనివారం, ఆదివారం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక వైయస్సార్ సిపి నాయకుల ఆహ్వానం మేరకు మదనపల్లె వైయస్సార్ సిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా నిస్సార్ అహమ్మద్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ ను ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసినారు. ఈ కార్యక్రమంలో జింకా చలపతి, ఆర్ఐ రమణా రెడ్డి, మయూరి రఘునాథ్ రెడ్డి, రిచీ, నాగార్జున, శంకర్ నాయక్, చిప్పిలే మల్లికార్జున రెడ్డి, చలపతి మరియు ఇతర ముఖ్య నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళలకు శుభాకాంక్షలు తెలిపిన వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు




దనపల్లి, మార్చి 8,మనం న్యూస్ : మదనపల్లి పట్టణంలోని వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ నేతృత్వంలో ప్రపంచ మహిళా దినోత్సవం అట్టహాసంగా నిర్వహించి కేక్ కట్ చేసి మహిళాభ్యుదయానికి కృషి చేస్తామని తెలియజేసినారు, ఈ కార్యక్రమానికి మహిళా సంఘం నాయకులు,,ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు పాల్గొనడం జరిగిందని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సద్దల జయసింహ అన్నమయ్య జిల్లా మహిళా అధ్యక్షురాలు అనురాధ, యలగలపల్లి మహిళా అధ్యక్షురాలు సుమతి, మహిళా సంఘం నాయకులు నాగేశ్వరి, రేణుక, శారద, మదనపల్లి మండల అధ్యక్షులు కొత్తవుడం శేఖర, చింతయ్య గారి కోట గౌరవాధ్యక్షులు మురన్న గారి వెంకట రమణ, నిమ్మనపల్లి నాయకులు కడపల శ్రీనివాసులు, మదనపల్లి మున్సిపాలిటీ నాలుగవ వార్డు గౌరవాధ్యక్షులు కోనే వెంకటరమణ, లక్ష్మీనారాయణ, బోయ వీధి యూత్ నరసింహులు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యమేమహాభాగ్యం. సమయం కేటాయించు డబ్బు సంపాదించు.

- కిషోర్ ప్రభుత్వ ఉద్యోగి.



పీలేరు మార్చి 8మనం న్యూస్:పీలేరు నియోజకవర్గం కలికిరి ధరణి హోటల్ సమీపంలో పులి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన వెస్టేజ్ కంపెనీ వ్యాపార అవగాహన కార్యక్రమంలో పులి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారా పిల్లల విద్యాభ్యాసం కోసం, నిరుద్యోగులు ఉద్యోగాల కోసం మధ్యతరగతి కుటుంబాలు చాలీచాలని డబ్బులుతో ఇబ్బంది పడుతున్నారా వీటన్నిటికీ చక్కని పరిష్కారం వెస్టేజ్ ప్రోడక్ట్ వ్యాపారాన్ని ప్రారంభించండి. వ్యాపారం ద్వారా ఒకరికొకరు సహాయకారిగా ఉండండి మీ ఆదాయాన్ని రెట్టింపు చేసుకోండి అని అవగాహన కల్పిస్తూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెస్టేజ్ ప్రొడక్షన్ కిషోర్ వెస్టేజ్ ఉత్పత్తుల గురించి బ్యాంకు బ్యాలెన్స్ కారు, విదేశీయాత్ర పిల్లలకు మంచి చదువులు, బంగారు,ఆరోగ్యం, మౌలిక వసతులు ప్రతి వ్యక్తికిఅవసరం. మార్కెట్ వస్తువులు ప్రసారాలు వల్ల నష్ట పోతున్నామని, వెస్టేజ్ అంటే పురాతన అడుగు జాడలని అధినేత గౌతమ్ 500ప్రోడక్ట్స్ వ్యాపారంలో అందర్నీ భాగస్వామ్యులు చేస్తూఎటువంటి పరిమితులు లేకుండా ఎవరైనా ఎప్పుడైనాఎక్కడైనా ప్రోడక్ట్ వ్యాపారం చేసుకోవచ్చుని.పురాతన పద్ధతులులో ఆరోగ్యం కరమైన వస్తువులను రోజువారి వంటలలో పెద్దలుఉపయోగించేవారని ఇప్పుడుఅవి అన్ని కనుమరుగయ్యే పరిస్థితులు.వంట నూనేలు వల్ల క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తున్నాయి.తినే ఆహారం, పీల్చే గాలి వల్ల ఆకస్మిక మరణాలు సంభవిస్తున్నాయనిమనకు 13రకాల విటమిన్స్ మినరల్స్ అవసరం. పౌష్టికాహారం, రాచ వైద్యం,అవిసె గింజలు నూనె,చక్కర వ్యాధికి వేపగింజలనూనె,దంపుడు బియ్యం వాడాలని.9రకాల వ్యాపారంవల్ల 31దేశాలు యాత్ర సౌకర్యం.,కెమికల్ లేని నూనెలు వాడమని చెప్పడమే మీరే కాబోయే వ్యాపారదిగ్గజాలు. మూడుతరాలకు ఆదాయం అందుతుందని . అద్భుతమైన వ్యాపారమనిఅన్నారు. ప్రసాద్ యుసిడి భువనేశ్వరరెడ్డి సిల్వర్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శ్రీకాళహస్తి, మార్చి 8,మనం న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆదేశాల మేరకు, ఆయన మాతృమూర్తి బొజ్జల బృందమ్మ గారు కార్యక్రమంలో పాల్గొని మహిళా నాయకులతో కలిసి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా బృందమ్మ మహిళా నాయకులతో కేక్ కట్ చేసి మహిళల దినోత్సవాన్ని ఆనందంగా జరుపుకున్నారు. ఆమె మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, గ్యాస్ సిలిండర్ సబ్సిడీ వంటి పథకాల ద్వారా మహిళల ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. బృందమ్మ గారు ఇంకా తెలిపారు, తెలుగుదేశం పార్టీలో మహిళలకు గౌరవం ఎంతో ఉన్నందున, వారికి రాజకీయ అవకాశాలు కల్పిస్తూ నాయకత్వ స్థానాలకు తీసుకువెళ్ళే విధంగా పార్టీ పనిచేస్తోందని, మహిళా శక్తి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు మరియు కూటమి ప్రభుత్వం నాయకులు పాల్గొని ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు.

## యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదర్శ వృధా ఆశ్రమం లో అల్పాహారం అందజేశారు




శ్రీకాళహస్తి రూరల్, మార్చి 8,మనం న్యూస్: ఏర్పేడు మండలం సరస్వతి కండ్రిగ గ్రామంలో లోకేష్ & భాను వారి కుమారుడు కుమార్తె(వేదాన్షిత , తనీష్ రాయల్)వారి పేరు మీద సహాయం వృధా ఆశ్రమం లో ఉన్న వృద్ధులు లకు ఉదయం హల్వ హారం వితరణ చేయండి జరిగింది ఈ సందర్భంగా యువ నేస్తం అసోసియేషన్ వ్యవస్థాపకులు మునిశేఖర్ గారు యువ నేస్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వినోద్ మాట్లాడతు ఎవ్వరు ఆకలితో చనిపోకూడదు అనే సంకల్పం తో యువ నేస్తం అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్నదాత సుఖీభవ అనే కార్యక్రమం నికి శ్రీకారం చుట్టారు ఇందులో భాగంగా ఈ రోజు ఆదర్శ వృధా ఆశ్రమంలో వృద్ధులకు మానసిక రోజులకు హల్వాహారం ఏర్పాటు చేయండిజరిగింది ఈ కార్యక్రమం వాలంటీర్స్ యుగంధర్,వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## మహిళల అభ్యున్నతే సమాజ ప్రగతికి కొలమానం: అంజూరు తారక శ్రీనివాసులు



శ్రీకాళహస్తి, మార్చి8,మనం న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు మరియు నాయకులకు ఘన వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగాఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు మరియు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మహిళా నాయకుల మధ్య కేక్ కట్ చేసి, వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ.."మహిళలు లేకపోతే విశ్వమే లేదు. అమృతమైన ఈ సృష్టికి మూల కారణం అమ్మ. మహిళా దినోత్సవం అని ఒక రోజుకే పరిమితం చేయకుండా, ప్రతిరోజూ వారిని గౌరవించుకోవాలి, స్మరించుకోవాలి" అని పేర్కొన్నారు.కార్మిక వ్యవస్థలో కూడా మహిళలు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం, నాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనమని, వారందరికీ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.మహిళలు కేవలం సామాజికంగానే కాక, ఆర్థికంగా మరియు రాజకీయంగా ఎదిగినప్పుడే దేశం నిజమైన పురోగతి సాధిస్తుందని ఆయన స్పష్టం చేశారు. "మహిళ సంతోషంగా ఉంటే ఆ కుటుంబం బాగుంటుంది. తద్వారా గ్రామం, రాష్ట్రం, చివరకు దేశం కూడా అభివృద్ధి పథంలో నడుస్తాయి" అని వ్యాఖ్యానించారు.మానవాళిలో సగభాగంగా ఉన్న మహిళలు, అభివృద్ధిలో అంతకు మించిన పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం మరియు అభ్యున్నతే ఏ సమాజ ప్రగతికైనా కీలకమైన కొలమానమని శ్రీనివాసులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు, డిపో కార్యదర్శి పసుపులేటి శ్రీనివాసకుమార్,డిపో అధ్యక్షుడుg p s ఆచారి,నిర్మల, గురవమ్మ,b j లక్ష్మి , సరస్వతి, రాధిక, భవాని,కుప్పయ్య, టి ఎల్ మూర్తి, చంద్ర, పట్టాభి,ఈశ్వరయ్య, రామకృష్ణ, ఎంఎస్ మన్యం, ఓ కుమార్, మురళి, కె ఆర్ కృష్ణ, గంగాధరమ్,మహిళా కార్మికులు మరియు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సివిల్స్ లో ర్యాంకు సాధించిన జయశ్రీకి ఘన సన్మానం

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా...



పలమనేరు ,మార్చి 8, మనం న్యూస్: పలమనేరు మండలం, జరావారిపల్లికి చెందిన, మునెమ్మ, శ్రీరాములు రెడ్డి కుమార్తె జయశ్రీ సివిల్స్ లో ఆల్ ఇండియా 360 ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా పలమనేర్ సామాజిక సేవా కార్యకర్త మధుమోహన్రావు జరావారిపల్లికి వెళ్లి, జయశ్రీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మధుమోహన్రావు మాట్లాడుతూ... చదువులో కానీ, స్పోర్ట్స్ కానీ, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి, ఈ విధమైన సన్మానం వారి ఇంటి వద్దకే వెళ్లి చేయడం జరుగుతున్నదని, అదే వరవడిని కొనసాగిస్తూ... జయశ్రీ కి కూడా సన్మానం చేయడం జరిగిందని, ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. పలమనేర్లో ఎంతోమంది ప్రతిభ కలిగిన విద్యార్థులు ఉన్నారని, చదువులో కానీ స్పోర్ట్స్ లో కానీ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని, సివిల్స్ లో ఆల్ ఇండియా ర్యాంకు సాధించడం గర్వకారణంగా ఉందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా సివిల్స్ ర్యాంకర్కు శాలువా, బొకే, మహారాజా క్యాప్ తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జయశ్రీ మాట్లాడుతూ.... ఈ సత్కారం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని తెలియజేశారు. కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో మధుమోహన్రావు ,జయశ్రీ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వపు విద్యార్థులు అపూర్వ కలయిక.

- 20 ఏళ్ల తర్వాత అందరం కలవడం ఆనందంగా ఉంది.



రామచంద్రపురం:మండలంలోని కుప్పం బాదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004-2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థుల అపూర్వ కలయిక ఆనందదాయకమన్నారు. ఆదివారం మండలంలోని రాయల చెరువు కట్ట కింద ఉన్న రాయల మండపంలో పూర్వపు విద్యార్థులు అందరూ కలిశారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలకరించుకుని ఆప్యాయంగా యోగక్షేమలను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం విందు భోజనాలు, పాటల పోటీలు నిర్వహించారు. ఈ అపూర్వ కలయికలో 25 మంది పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇలాగే ప్రతి ఏడాది పూర్వపు విద్యార్థుల కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు వినోద్ రాయల్, కిరణ్ కుమార్ రెడ్డిలు తెలిపారు




## దినోత్సవం సందర్భంగా 2 నెలల ఉచిత కుట్టు శిక్షణ

మదనపల్లె, మార్చి 08,మనం న్యూస్: మహిళా దినోత్సవం సందర్భంగా 2 నెలల ఉచిత కుట్టు శిక్షణ ప్రారంభం.., శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహకారంతో మదనపల్లె బికే పల్లి లోని ధాత్రి కార్యాలయం నందు ఇవాళ 30 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షను ప్రారంభించడం జరిగింది దీనికి సహకరిస్తున్న శ్రీ అనంత చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కాకర్ల సురేష్ కి ప్రత్యేక కృతజ్ఞతలు మహిళలందరూ తెలియజేశారు...., టైలరింగ్ 20 సంవత్సరాల అనుభవం కలిగిన మహిళా నిష్ణాతులచే ప్రత్యేక బోధన ఉంటుందని ధాత్రీ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు Dr. స్వాతి చక్రపాణి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో 30 మంది టైలరింగ్ నేర్చుకోబోవు మహిళలు, ట్రైనర్ అఖిల, అసిస్టెంట్ ట్రైనర్ వినీత, అనంత చారిటబుల్ ట్రస్ట్ వాలంటీర్ పద్మ, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు...

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా టిడిపి మహిళా నాయకురాళ్ల శుభాకాంక్షలు

- డా. కొడూరు బాలసుబ్రహ్మణ్యం.



తిరుపతి, మార్చి 07, మనం న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుపతి పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, సుల్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, తిరుపతి అసెంబ్లీ నియోజకవర ఇన్ చార్జ్ సుగుణమ్మ, రాష్ట్ర నాయకురాలు పుష్పావతి యాదవ్ కి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు మరియు మహిళా నాయకులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం. ఈ సందర్భంగా డా. కొడూరు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మహిళల సాధికారతకు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఎప్పటినుంచో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి కోసం శ్రీశక్తి పథకం, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డ్వాక్రా రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ మహిళలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, మహిళల అభివృద్ధితోనే రాష్ట్రం మరియు దేశం అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బుల్లెట్ రమణ, తిరుపతి పార్టీ నాయకులు ప్రమోద్ కుమార్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు కొండంత అండ...! కొమ్మిశెట్టి రూపేష్

- ఐక్యతతో రాజ్యాధికారం సాధిద్దామని పిలుపు



చిన్నగొట్టిగల్లు మార్చి 8 మనం న్యూస్: జనసేన పార్టీ ప్రతి కార్యకర్తకు కొండంత అండగా నిలుస్తుంది అని ఆ పార్టీ సీనియర్ నాయకుడు కొమ్మిశెట్టి రూపేష్ అన్నారు. ఆదివారం యడంవారిపల్లి లో జనసేన పార్టీ సభ్యత్వాన్ని ఆయన యుద్ధ ప్రాతిపదికన చేపట్టారు. ఈ సందర్భంగా రూపేష్ కుమార్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తకు బీమా సౌకర్యం కల్పించి కార్యకర్తల కష్టసుఖాలలో పాలుపంచుకుంటుందన్నారు. యాక్సిడెంట్ కు 50వేలు, చనిపోయిన వారికి 5లక్షలు రూపాయల భీమాను జనసేన పార్టీ కల్పిస్తుందన్నారు. రానున్న రోజుల్లో జనసేన పార్టీ పైనే రాష్ట్ర భవిష్యత్ ఆధారపడి ఉంటుందని ఆయన తన ధీమాను వ్యక్తం చేశారు. జనసేన పార్టీ ఆశయాల సాధన కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికారం సాధించడానికి ఐక్యమత్యంతో పోరాడాలన్నారు.అందుకోసం పార్టీ క్యాడర్ ను గ్రామీణ స్థాయి నుంచి బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో రంపం మురళి , రామకృష్ణ ,దొర బాబు నాయుడు , ఎస్ కిరణ్ , హరి , నరేష్ , గణేష్ , బద్రి , మహిళలు , తదితురులు పాల్గొన్నారు .

## కొత్తపాలెం గ్రామంలో 0.99 సెంట్ల సర్కారు భూమిపై కన్నేసిన అక్రమణదారులు...

- ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు - తాశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి....



రేణిగుంట మనం మర్చి 8.:రేణిగుంట మండలంలోని కొత్తపాలెం గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి, విధుల్లో ఉన్న రెవెన్యూ అధికారులను అడ్డుకున్న నిందితులపై రేణిగుంట అర్బన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.కొత్తపాలెం రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 96/3 లో గల 0.99 సెంట్ల విలువైన ప్రభుత్వ భూమి ప్రస్తుతం అనాధీనంగా ఉంది. ఈ భూమిపై కన్నేసిన లోకేశ్వర్ రెడ్డి, అతని అనుచరులు, నిబంధనలకు విరుద్ధంగా ఆ భూమిని ఆక్రమించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు.విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, అది ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు. వెంటనే అక్కడ ఏర్పాటు చేసిన అక్రమ ఫెన్సింగ్ ను తొలగించి, అది "ప్రభుత్వ భూమి" అని తెలియజేస్తూ హెచ్చరిక బోర్డును పాతారు.అయితే, నిందితులు లోకేశ్వర్ రెడ్డి, జంగటి కృష్ణయ్య తదితరులు బరితెగించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోర్డును తొలగించడమే కాకుండా, విధుల్లో ఉన్న రెవెన్యూ అధికారులను అడ్డుకుని దౌర్జన్యానికి దిగారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తూ అధికారుల పనికి ఆటంకం కలిగించారు. రేణిగుంట మండలం తహశీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఫిర్యాదు మేరకు రేణిగుంట అర్బన్ పోలీసులు రంగంలోకి దిగారు. నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బి.ఎన్.ఎస్ )సెక్షన్లు 132, 324(4), 329(3) కింద కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. "జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడైనా ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. భూ ఆక్రమణదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోం. ప్రభుత్వ ఆస్తులను కాపాడటంలో ప్రజలు కూడా సహకరించాలి రెవెన్యూ అధికారులు తెలియజేశారు.

# గ్యాస్ ధర పెంపుదల ను ఉపసంహరింకోవాలి సిపిఐ డిమాండ్.



మదనపల్లె, మార్చి 08,మనం న్యూస్: వంటగ్యాస్ ధర సిలిండర్ కు డొమెస్టిక్ 60 రూపాయలు వాణిజ్య సిలిండర్ 115 రూపాయలు పెంచడానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీవ్రంగా ఖండిస్తున్నదని నేడు స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శి తోపు కృష్ణప్ప సిపిఐ మదనపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె మురళి మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలు ఉపసంహరించు కోవాలని వారు డిమాండ్ చేశారు ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడి చేయడం యుద్ధమేఘాలు కమ్ముకొని వికార యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం గతంలో రష్యా నుండి 6 చౌకగా కూడా ఆయిల్ దిగుమతి చేసుకుంటుండగా అమెరికా ఆంక్షలు విధించి అమెరికా నుంచెనే ఆయిల్ కొనాలని షరతులు పెట్టడం వలన కేంద్ర ప్రభుత్వం ఆ షరతులకు తలకి సామాన్య ప్రజల మీద గ్యాస్ బండ మోపడం సరైనది కాదని వారు మండిపడ్డారు యుద్ధాన్ని నిలుపుదల చేయడానికి ఈ దేశం ప్రధాని మోడీ ప్రయత్నం చేయకపోవడం సరైనది కాదని అగ్రరాజ్యం అమెరికా తన ఆధిపత్యం కోసం ఆయుర్లు సొంతం చేసుకోవడానికి తన వద్ద ఉన్నటువంటి యుద్ధ సామాగ్రిని ఆయుధాలను కొనుగోలు చేయడానికి చిన్న దేశాలపై యుద్ధాలు చేయడం ఆ దేశ అధ్యక్షులను అదిరించి బెదిరించి కిడ్నాప్ చేసి తీసుకెళ్లడం ఇది అమెరికా గుప్తాధిపత్యానికి అహంకారానికి ఆ దేశ సర్వమత్వానికి విఘాతం కలిగించే విధంగా అమెరికా వ్యవహరిస్తున్నదని ఐక్యరాజ్యసమితి జోక్యం కలిగించుకొని ప్రపంచంలోనే అతిపెద్ద దేశమైన భారతదేశ ప్రధాని యుద్ధాన్ని ఆపడానికి ప్రయత్నం చేయాలని వారి డిమాండ్ చేశారు ప్రస్తుతం భారతదేశంలో సామాన్య పేదలపై పెనుబారాలు మోపుతున్నారని రాబోవు రోజుల్లో గ్యాస్ పేదలకు అందడం సాధ్యమయ్యేటట్లు లేదని ఇదే కాక ఆక్వా రైతులు రైతులు పండించిన పంటలు విదేశాలకు ఎగుమతి నిలిచిపోయినా యని వాటి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారి డిమాండ్ చేశారు అమెరికా అధిపత్యంలో అమెరికా ఆంక్షలు భారత ప్రభుత్వం డు బసవన్నలాగా తల ఊపకుండా ఇదేస సార్వభౌమ త్వాన్ని ఈ దేశ 1047 కోట్ల ప్రజల ఆత్మ అభిమానాన్ని అమెరికా వద్ద తాకట్టు పెట్టొద్దని నిన్నటిదాకా రష్యా వద్ద ఆయిల్ కొనదని నేడు మాత్రం ఒక నెలపాటు రష్యా వద్ద ఆయిల్ భారత్ కొనుగోలు చేసుకోవచ్చని తాను పరిమిషన్ ఇస్తున్నానని అమెరికా చెప్పడం ఈ దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయటమే అని వారి కేంద్ర ప్రభుత్వాన్ని ఎగదేవా చేశారు ప్రస్తుతం వాణిజ్య సిలిండర్లపైన ఆంక్షలు విధిస్తున్నారని హోటళ్లకు పరిశ్రమలకు ఆంక్షలు విధిస్తున్నారని రేపోమాపో ఇంటి ఇండ్లలో వాడే డొమెస్టిక్ సిలిండర్లకు కూడా ఆంక్షలు విధిస్తారని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మాధవ్ ఓబులేసు విజయ్ తిరుమల తదితరులు పాల్గొన్నారు

## వెలుగు స్వచ్ఛంద సంస్థలో

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



వెలుగు స్వచ్ఛంద సంస్థలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మదనపల్లి,మార్చి 8, మనం న్యూస్. కోళ్లబైలు పంచాయతీ, అమ్మచెరువుమిట్టలో ఉన్న వెలుగు స్వచ్ఛంద సేవా సంస్థలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మహిళల సాధికారత, సమాన హక్కులు, ఆరోగ్యం మరియు సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తు చేస్తూ వెలుగు సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి , కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మదనపల్లె సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి జయలక్ష్మి, సైకియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక, గ్రామ జ్యోతి సొసైటీ డైరెక్టర్ శ్రీమతి సుభద్ర హాజరై తమ ప్రసంగాలతో మహిళలకు ప్రేరణనిచ్చారు.ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి మాట్లాడుతూ మహిళలు తమ హక్కులు, చట్ట పరిరక్షణల గురించి అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని పేర్కొన్నారు. కుటుంబం, సమాజం, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె అన్నారు. మహిళలు విద్యను ఆయుధంగా చేసుకొని ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని తెలిపారు. అంతేకాకుండా, వెలుగు సంస్థ ఎన్నో సంవత్సరాలుగా వికలాంగ పిల్లలు మరియు వృద్ధ మహిళల సేవలో నిస్వార్థంగా పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని, సంస్థకు నిర్విరామంగా సేవలను అందిస్తున్న సెక్రటరీ ఎం ఉదయ్ మోహన్ రెడ్డి దంపతులను అభినందించారు.సైకియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక మాట్లాడుతూ మహిళల మానసిక ఆరోగ్యం కూడా శారీరక ఆరోగ్యంతో సమానంగా ముఖ్యమని వివరించారు. కుటుంబ బాధ్యతలు, సామాజిక ఒత్తిడులు మధ్య మహిళలు తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. పరస్పర సహకారం, ప్రేమ, మద్దతు ఉంటే కుటుంబం మరియు సమాజం మరింత బలంగా ఎదుగుతుందని తెలిపారు. వెలుగు సంస్థలో వృద్ధులు మరియు పిల్లలకు అందిస్తున్న సేవలను ఆమె ప్రశంసించారు.గ్రామ జ్యోతి సొసైటీ డైరెక్టర్ శ్రీమతి సుభద్ర మాట్లాడుతూ మహిళల సాధికారత ద్వారా కుటుంబం మాత్రమే కాక సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. మహిళలు ఒకరికి ఒకరు ప్రోత్సాహం అందిస్తూ ముందుకు సాగాలని ఆమె సూచించారు.తరువాత వెలుగు కన్వీనర్ ఆర్. భాగ్యలక్ష్మి మాట్లాడుతూ సమాజానికి విశేష సేవలు అందిస్తున్న ముఖ్య అతిథులను అభినందించారు. మదనపల్లె సీనియర్ సివిల్ జడ్జి జయలక్ష్మి న్యాయవ్యవస్థలో మహిళలకు న్యాయం అందించే దిశగా, మహిళల హక్కుల పరిరక్షణలో ఎంతో సేవ చేస్తున్నారని కొనియాడారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని ప్రోత్సహిస్తూ ఆమె అందిస్తున్న మార్గదర్శకత్వం సమాజానికి ఎంతో ఉపయోగకరమని తెలిపారు.అలాగే సైకియాట్రిక్ వైద్య నిపుణురాలు డాక్టర్ రాధిక మహిళల మానసిక ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, కుటుంబం మరియు సమాజంలో మహిళలు మానసికంగా దృఢంగా ఉండేందుకు చేస్తున్న సేవలను భాగ్యలక్ష్మి ప్రశంసించారు. మహిళలలో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు మరియు మానసిక ఆరోగ్యంపై సరైన మార్గనిర్దేశం చేయడంలో ఆమె పాత్ర ప్రశంసనీయమని పేర్కొన్నారు.గ్రామ జ్యోతి సొసైటీ డైరెక్టర్ సుభద్ర గ్రామీణ ప్రాంతాలలో మహిళల అభివృద్ధి, స్వయం ఉపాధి, సామాజిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ మహిళలకు ప్రేరణగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళలు ఆర్థికంగా మరియు సామాజికంగా ఎదగడానికి ఆమె చేస్తున్న కృషి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని కొనియాడారు.

# ఆధునిక మహిళ కార్యసాధకురాలు కావాలి

- మెడికల్ కాలేజీ మహిళా దినోత్సవ సభలో నగర మేయర్ డాక్టర్ శిరీష




AP HAMSA ఆధ్వర్యంలో తిరుపతి మెడికల్ కాలేజీ ఆవరణలోని భువన విజయం ఆడిటోరియంలో మహిళా దినోత్సవం జరిగింది.. స్థానిక శాసన సభ్యులు ఆరని శ్రీనివాసులు గారితో కలిసి తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష పాల్గొన్నారు. సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ మహిళ అంటే బొజ్జేసు మాత, కరనేసు మంత్రి లాంటి మాటలు వింటుంటాము.. తప్పు లేదు ఎందుకంటే మహిళ బిడ్డకు జన్మనిచ్చిన నాటి నుంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దే తల్లి ,గురువు మహిళే.. ఆ వరవడిని కొనసాగిద్దాం.. కానీ అంతవరకే మనం పరిమితం కాకూడదు.. సపర్యలు చేసే అపురూపమైన మహిళగానే మనం పరిమితం కాకూడదు.. ఆధునిక మహిళ కార్యసాధకురాలు అని నిరూపించుకోవాలి. మనం లేని చోటు ఎక్కడుంది ? భూమి నుంచి విశ్వం వరకు జరిగే ప్రతి అంశంలో ప్రగతిలో మన పాత్ర ఉన్నది. అంతగా మహిళ అభివృద్ధి సాధించినందుకు మహిళలుగా మనం సంతోషించాలి. తర్జాతీయ మహిళా దినోత్సవం ఈవెంట్ కాదు.. మహిళా సాధికారిత సాధనకు స్ఫూర్తి నిచ్చే రోజు.. ఒకప్పుడు మహిళకు సమాన వేతనం ఉండేది కాదు.. ఓటు హక్కు కూడా లేని రోజులు ఉన్నాయి.. క్రమేణా మన ముందు తరం పెద్దల కృషి పలితంగా సమాన హక్కులను సాధించుకున్నాం. అందుకే అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళా సాధికారిత సాధనకు స్ఫూర్తి నిచ్చే రోజు. మగ్రాభివృద్ధి సాధించినప్పుడే సమాజం నిజమైన అభివృద్ధిని సాధించినట్లు.. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు కూడా సమానంగా అభివృద్ధి సాధించకపోతే ఎంత ప్రగతి సాధించినా వెలితిగానే ఉంటుంది. నేడు ప్రతి రంగంలో పురుషుడితో సమానంగా మహిళ రాణిస్తుంది.. ఈ పని మహిళ చేయగలదా అనే రోజు నుంచి ఈ పనులు మహిళలు మాత్రమే చేయగలరు అనే స్థాయికి మన ప్రగతి సాధించాము. మ్మకానికి , విశ్వాసానికి ప్రతిరూపం మహిళ.. నేను ఇక్కడే చదువుకున్నాను . మేయర్ గా ఉన్నాను.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆలోచనలతో మేయర్ గా నన్ను ఎంపిక చేసినప్పుడు.. మహిళ, డాక్టర్ వీరు ఏమి చేయగలరు అనుకున్నారు చాలా మంది.. కానీ నేను చదువుకున్న ఈ కాలేజీ నాకు నేర్పిన విద్య, నా డాక్టర్ వృత్తి నేర్పిన అనుభవాలు మీ అందరి సహకారంతో వీరు ఏమి చేయగలరు అనుకున్న వారే నేడు వీరు మాత్రం చేయగలిగారు అని నిరూపించుకున్నాను. అందుకు నా గురువులకు, సహచర డాక్టర్లకు మీకు ఎప్పుడూ రుణపడి ఉంటాను.. ఈ సందర్భంగా నేను చెప్పదలుచుకున్నది మహిళకు అవకాశం ఇస్తే సమర్థవంతంగా తమ బాధ్యతలను నిర్వహిస్తారని.. నమ్మిన నాయకుడికి విశ్వాసంగా ఉంటారని ఒక మహిళగా నేను గర్వంగా చెపుతాను.

## జనసేన పార్టీలో చేరిన ప్రముఖ పారిశ్రామికవేత్త గుర్రం రఘురామ్ చౌదరి....






బంగారుపాళ్యం తవనం పల్లి మనం న్యూస్: చిత్తూరు జిల్లా,పూతలపట్టు నియోజకవర్గం,తవణంపల్లి మండలం జి.గొల్లపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త,సిద్దార్థ ఆగ్రో ప్రాసెసింగ్ యూనిట్ అధినేత గుర్రం రఘురామ్ చౌదరి తన సహచరులతో జనసేన పార్టీ MLC శ్రీ కొణిదెల నాగబాబు గారు మరియు జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్ళూరి గార్ల సమక్షంలో హైదరాబాద్ నగరంలోని ఆయన కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు. శ్రీ కొణిదెల నాగబాబు గారు మరియు శ్రీ రామ్ తాళ్ళూరి గారు రఘురాం చౌదరి గారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. తదనంతరం శ్రీ నాగబాబు గారు మరియు శ్రీ రామ్ తాళ్ళూరి గారు మాట్లాడుతూ

జనసేన పార్టీ సిద్ధాంతాలు,విధి విధానాల గురించి వివరంగా చర్చించారు,జనసేన కార్యకర్తలు, జనసేన నాయకులు,జనసైనికులు అందరితో కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమం అనంతరం శ్రీ గుర్రం రఘురాం చౌదరి గారు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధన కోసం, జనసేన పార్టీ విధి విధానాలకు కట్టుబడి నిరంతరం ఎలాంటి శక్తివంచన లేకుండా, సమిష్టిగా కృషి చేస్తామని,పూతలపట్టు నియోజకవర్గం మరియు చిత్తూరు పార్లమెంట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో తన శక్తి మేర జనసేన పార్టీ బలోపేతం కొరకు, నిరవధిక కార్యక్రమాల ద్వారా,జనసేన నాయకులు,జనసైనికులు,జనసేన కార్యకర్తల అందరితో కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఇంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి,ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు గారికి మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ రామ్ తాళ్ళూరి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్టేట్ ఐటీ కోఆర్డినేటర్ ఉయ్యాల శ్రీనివాస్,చిత్తూరు జిల్లా ఉమ్మడి కార్యదర్శి ఏపీ శివయ్య, చిరంజీవి యువత అధ్యక్షులు పూల ప్రభాకర్,చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం.మహేష్ స్వేరో,యాదమరి మండల అధ్యక్షులు కుమార్,తవణంపల్లి మండల ప్రధాన కార్యదర్శి ఏఎస్ ఉదయ్ కుమార్,బంగారుపాల్యం మండల ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్,ఆవుల శాంతి మూర్తి,కిరణ్,PACS అధ్యక్షులు ప్రభాకర్,పూల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.దాదాపు రెండు దశాబ్దాలుగా మామిడి గుజ్జు పరిశ్రమ ద్వారా పూతలపట్టు నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా,వివిధ ప్రాంతాలలో రైతులకి అందుబాటులో ఉంటూ కీలకంగా వ్యవహరించిన శ్రీ రఘురాం చౌదరి గారు ప్రస్తుతం ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం హర్షణీయమని స్థానిక ప్రజలు, నాయకులు,రైతులు,వారి శ్రేయోభిలాషులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంచి వ్యక్తిత్వం కలిగిన రఘురాం చౌదరి లాంటి నాయకులు సమాజానికి అవసరమని



## ఎక్కడ స్త్రీలు పూజింపబడతా రో-అక్కడ దేవతలు కొలువై ఉంటారు!

- గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు!

పూతలపట్టు మార్చి 8 మనం న్యూస్: ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారని పూతలపట్టు శాఖా గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు పేర్కొన్నారు ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పూతలపట్టు శాఖ గ్రంథాలయంలో మహిళా దినోత్సవ కార్యక్రమం పూతలపట్టు గ్రంథాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది ముఖ్యఅతిథిగా గొడుగు చింత పంచాయత్ సెక్రటరీ శ్రీదేవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు మహిళా సాధికారతపై వారు సమాజంలో మహిళలను గౌరవిస్తున్న విధానాన్ని వివరించారు. ప్రతి ఒక్క కార్యక్రమానికి వెనుక మహిళ ఉంటుందని ప్రతి కుటుంబం వెనుక మహిళ ఉంటుందని, ప్రపంచంలో మహిళల అభ్యున్నతే అభివృద్ధికి కారణమని, సమ సమాజ నిర్మాణంలో అమ్మగా చెల్లిగా అక్కగా భార్యగా సేవలందించేటువంటి మహిళ గొప్ప వరమని మాతృమూర్తిగా, స్త్రీ మూర్తిగా సమాజంలో వెలుగు ఉందుతుందని మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె కొనియాడారు. గ్రంథాలయ అధికారి తాళ్ల రవీంద్రబాబు మాట్లాడుతూ సమాజంలో మహిళ యొక్క సాధికారతను అభివృద్ధిని ప్రతి ఒక్కరు కూడా ప్రశంసనీయమన్నారు. మహిళల పట్ల ప్రతి ఒక్కరు కూడా గౌరవంగా ఉండాలని ప్రపంచంలో మహిళ యొక్క దినోత్సవం చాలా ఘనంగా జరపడం, ప్రతి పురుషుల యొక్క కర్తవ్యం అన్నారు. ప్రతి కుటుంబానికి మూలం మహిళనేని సృష్టికి మూలం కూడా మహిళలని వారు కొనియాడారు. దాదాపు 30 మంది మహిళలు పాల్గొనడం విశేషంగా అందరు కూడా మాట్లాడారు. మహిళలు మాట్లాడుతూ సమాజంలో మహిళలను గౌరవించాలి మర్యాదపూర్వకంగా మాట్లాడాలి అన్నారు. గ్రంధాల అధికారి తాళ్ల రవీంద్రబాబు మహిళలకు టిఫెన్ తినేటటువంటి క్యారియర్లు వాళ్ళకి బహుమతులుగా అందజేశారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మార్చి 9వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## రేణిగుంట వెదళ్లచెరువు గిరిజనులతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలు!

- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ_బహుమతులు ప్రధానం!!



రేణిగుంట మనం మార్చి 8: రేణిగుంట మండలం వెదళ్ల చెరువు ఎస్టి కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంబరాలను తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం & జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు గిరిజన మహిళలు చిన్నారి పిల్లలతో పాటలు,నృత్యలు,కబడ్డీ,రంగోలి, వివిధ రకాల పోటీలు నిర్వహించి,అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సభ నిర్వహించారు. వేమన విజ్ఞాన కేంద్రం తిరుపతి జిల్లా కార్యదర్శి నాగార్జున మాట్లాడుతూ మహిళా దినోత్సవం అంటే "శ్రామిక మహిళల దినోత్సవం" అన్నారు. భారత దేశంలో వ్యవసాయ రంగంలో ఎక్కువ మంది శ్రామిక మహిళ లున్న గ్రామీణ ప్రాంతాల్లో జరపడం కోసం వెదళ్ల చెరువు ఎస్టి కాలనీలో జరుపుతున్నామని తెలిపారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ ఆడపిల్లలను ఖచ్చితంగా చదివించాలి, బాల్య

వివాహాలు చేయకూడదు, బాగాచదువుకొని గిరిజన పిల్లలు అభివృద్ధి చెందాలని కోరారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు బిర్లా నాయుడు,జయరామయ్య ప్రసంగించారు. ఆటల పోటీల్లో విజేతలకు జయరామయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. గ్రామ స్థానికుడు పంచాయితి ఉద్యోగి ప్రసాద్, రఫి, నారాయణ, ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరమ్మ, జన విజ్ఞాన వేదిక నాయకులు ఓ.వెంకట రమణ పాల్గొని ప్రసంగించారు.

## సేవా ప్రతిభలకు గుర్తింపు- ప్రగతి సంస్థ సిబ్బంది, బాలల సంఘం,విద్యార్థులకు మహిళా దినోత్సవం సందర్బంగా అవార్డులు...



రేణిగుంట మనం మార్చి 8: తిరుపతి జిల్లా రేణిగుంట, ఏర్పేడు, శ్రీకాళహస్తి మండలాల్లో గత 15 సంవత్సరాలుగా బాలల హక్కుల కోసం ప్రగతి సంస్థ పనిచేస్తోంది. బడి బయట పిల్లలను, బాలకార్మికులని బడిలో చేర్పించడం, బాల్య వివాహాలను నిర్మూలించడం, బాలల సంఘాలు, కిషోర బాలికల సంఘాల ద్వారా పిల్లలకు అనేక రకాలైన అవగాహన కార్యక్రమాలు చేపట్టడం,పాఠశాలలు, అంగన్వాడీ మౌళిక వసతులను మెరుగు పరచడం, స్టెమ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం, గ్రామీణ ప్రాంతాలలో సమస్యల పరిష్కారం కోసం అడ్వకసిలు చేయడం ద్వారా గత 15 సం. లు నుండి ప్రగతి సంస్థ పనిచేస్తున్న గ్రామాల్లో అభివృద్ధి దిశగా ప్రయాణం సాగుతోంది. ప్రగతి సంస్థలో రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి, ఏర్పేడు మండల కోఆర్డినేటర్ శిరీష దశాబ్ద కాలంగా ఈ సేవలు చేస్తున్నందుకు గాను చైల్డ్ రైట్స్ అండ్ యు బెంగళూరు వారు గుర్తించి మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లో జరిగిన వేడుకలో వీరికి అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఇదే సందర్భంగా ప్రగతి పని చేస్తున్న గ్రామాల నుంచి సైన్స్ విభాగంలో డిగ్రీ చదువుతూ గ్రామంలో ఆదర్శవంతంగా ఉన్నా బాలల సంఘాల సభ్యులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేకల గంగోత్రి, చైతన్యపురం మరియు తోటి సౌమ్య అంజిమేడు ఈ పురస్కారాన్ని అందుకున్నారు. రాష్ట్ర స్థాయిలో తమ సిబ్బందికి, పిల్లలకు అవార్డులు రావడంపై ప్రగతి సంస్థ డైరెక్టర్ కెవి రమణ హర్షం వ్యక్తం చేశారు



## మహిళాభివృద్ధికి విద్యే కీలకం: ఎం సుమలత.

- సెవెన్ హిల్స్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

రామచంద్రాపురం: సమాజంలో మహిళల అభివృద్ధికి విద్య కీలకమని, సమ సమాజ స్థాపనలో మహిళలు కీలక పాత్ర పోషించాలని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల కరస్పాండెంట్ ఎం సుమలత అన్నారు. మండలంలోని వెంకటరామాపురం గ్రామం వద్ద ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో 50వ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం కళాశాల విద్యార్థినీలచే వెంకటరామాపురం గ్రామంలో మహిళా దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. రాయల చెరువు కట్ట సమీపంలోని శ్రీ శక్తి పీఠంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా స్త్రీ శక్తి చైతన్యంతో పునీతమైంది. సృష్టికి మూలమైన స్త్రీ శక్తిని గౌరవిస్తూ, లోకకల్యాణార్థం పీఠంలో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న సుమారు 200 మంది మహిళలకు పూజ్యశ్రీ మాతాజీ రమ్యానంద భారతి స్వామిని మహిళా భక్తులకు వస్త్రము, పసుపు కుంకుమలు, అత్యంత పవిత్రమైన శ్రీ యంత్రమును ప్రసాదంగా అందజేసి దీవించారు. భక్తులందరికీ అన్న ప్రసాదాలు పంపిణీ చేశారు.

## వినాయకస్వామి ని దర్శించుకున్న వి ఎం ఆర్ డి ఏ కమిషనర్ తేజ్ భరత్



పూతలపట్టు కానిపాకం మార్చి 8 మనం న్యూస్: శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామిని ఆదివారం విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజనల్ డెవలప్మెంట్ అథారిటీ కమిషనర్ తేజ్ భరత్ ఐఏఎస్ స్వామిని దర్శించుకున్నారువీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు చిత్రపటానికి అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపరెంటెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం



రామకుప్పం ( మార్చ్ 8) మనం న్యూస్: రామకుప్పంలోని బిజెపి కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా మహిళా మోర్చ అధ్యక్షులు కవిత రాజు మహిళలు సన్మానించారు మహిళలకు గౌరవం ఎక్కడ ఉంటే అక్కడ సిరిసంపదలు ఉంటాయని పేర్కొన్నారు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రధానినరేంద్ర మోడీ మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రవేశపెట్టాలన్నారు మహిళలు స్వయం ఉపాధి ద్వారా బాగుపడేందుకు అనేక కార్యక్రమాలు రూపకల్పన చేశారు అన్నారు కేంద్ర ప్రభుత్వం పథకాల గురించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకుంటే అవి మంజూరు అవుతాయన్నారు ఈ చిత్తూరు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులు కవిత రాజు ఈ సందర్భంగా మహిళలకు సాలువలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బి నాగలక్ష్మి, మండల బిజెపి అధ్యక్షులు రాణి జనార్దన్ రెడ్డి నాయకులు వనజ ఆదెమ్మ ఇంకా పలువులు ఉన్నారు

## కరకంబాడిలో ఘనంగా మహిళా దినోత్సవం..

- రాస్ ఆధ్వర్యంలో మిన్నంటిన మహిళా చైతన్య వేడుకలు....





రేణిగుంట మనం మార్చి 8.:రాష్ట్రీయ సేవా సమితి (రాస్) ఆధ్వర్యంలో కరకంబాడి పంచాయతీలోని సంస్థ ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సంబరాల్లో సుమారు రెండు వేల మంది మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు. కోలాటాలు, చెక్కభజనలు మరియు ఆధ్యాత్మిక సాంస్కృతిక ప్రదర్శనలతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బృందమ్మ మాట్లాడుతూ, మహిళను భోజ్యేషు మాత, కరణేషు మంత్రి అని కొనియాడటం సముచితమని పేర్కొన్నారు. బిడ్డకు జన్మనిచ్చిన నాటి నుండి ఆ బిడ్డను ప్రయోజకుడిగా తీర్చిదిద్దే వరకు తల్లి పాత్ర వెలకట్టలేనిదని వివరించారు. ఆధునిక కాలంలో మహిళలు కేవలం గృహానికే పరిమితం కాకుండా, ప్రతి రంగంలోనూ తమదైన ముద్ర వేస్తూ కార్యసాధకులుగా నిలవాలని ఆకాంక్షించారు. భూమిపై జరిగే ప్రతి అంశంలోనూ స్త్రీ పాత్ర విడదీయలేనిదని, నేడు మహిళలు సాధిస్తున్న అభివృద్ధి గర్వకారణమని ఆమె తెలిపారు.అనంతరం సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం మాట్లాడుతూ, ప్రతి ఏటా మహిళా సంఘాల ద్వారా వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. మహిళలు ఆర్థిక క్రమశిక్షణతో పాటు కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. చదువుకున్న మహిళ ఉన్న ఇల్లు స్వర్గధామం అవుతుందని ఆయన కొనియాడారు. ఈ వేడుకల సందర్భంగా వయోవృద్ధులకు దుప్పట్లు, గర్భిణులకు శ్రీమంతాలు నిర్వహించి బియ్యం మరియు పౌష్టికాహార కానుకలను అందజేశారు. అదేవిధంగా దివ్యాంగులకు వినికిడి యంత్రాలు, చక్రాల కుర్చీలను ఉచితంగా పంపిణీ చేశారు. కుట్టుపనిలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు ధృవీకరణ పత్రాలను, అర్హులైన వారికి మంగళసూత్రం కిట్లను అందజేశారు. మహిళలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మమత, సుబ్బరత్నమ్మ, లక్ష్మి, రామ్ కుమార్, భుజినాయుడు, నాగరాజు, రమేష్ రెడ్డి, రవి మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 'బాల్య వివాహ విముక్తి రథం' 100 రోజుల అవగాహన కార్యక్రమం ముగింపు



శ్రీకాళహస్తి రూరల్, మార్చి8,మనం న్యూస్:అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 'బాల్య వివాహ విముక్తి రథం' 100 రోజుల ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమం ఘనంగా ముగిసింది. భారత ప్రభుత్వం మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖతో పాటు Just Rights for Children నెట్ వర్క్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ప్రగతి సంస్థ సమన్వయం చేసింది.తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు మరియు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ లెజిస్లేటివ్ కమిటీ చైర్మన్ చేతుల మీదుగా ప్రారంభమైన ఈ 'బాల్య వివాహ విముక్తి రథం' జిల్లా వ్యాప్తంగా మారుమూల గ్రామాలు, గిరిజన ప్రాంతాలు మరియు పట్టణాల్లో పర్యటిస్తూ బాల్య వివాహాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించింది.ఈ 100 రోజుల ప్రచార కార్యక్రమం ముగింపు సందర్భంగా తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామంలో గ్రామస్తులు కొవ్వొత్తులు వెలిగించి తమ మద్దతును తెలియజేశారు. అలాగే శ్రీకాళహస్తి రాజీవ్ నగర్ కాలనీలోని ఏపిడబ్ల్యుఆర్ ఎస్ గర్ల్స్ హాస్టల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రగతి సంస్థ డైరెక్టర్ కె.వి. రమణ మాట్లాడుతూ, బాల్య వివాహం ఒక తీవ్రమైన సామాజిక సమస్య మాత్రమే కాకుండా చట్టపరంగా నేరమని తెలిపారు. చిన్న వయస్సులో పెళ్లి చేయడం అమ్మాయిల భవిష్యత్తును నాశనం చేసి, పోషకాహార లోపం, విద్యాభావం మరియు పేదరికం వంటి సమస్యలలోకి నెడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ఈ ప్రచారం ఒక ప్రజా ఉద్యమంగా మారిందని తెలిపారు. తిరుపతి ఎంపీ గురుమూర్తి ఈ కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ పార్లమెంటులో బాల్య వివాహాల నిర్మూలన చట్టం అమలుకు కృషి చేస్తామని చెప్పడం సంతోషకరమని అన్నారు. 'బాల్య వివాహ ముక్తి రథం' కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, దేవాలయ పూజారులు, చర్చ్ పాస్టర్లు, మసీదు మౌళీలు మరియు వివిధ మత పెద్దలు పాల్గొని బాల్య వివాహాలు చేయకూడదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన పత్రికా మిత్రులు మరియు క్యాంపెయిన్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, వార్డెన్ విజయలక్ష్మి, ప్రగతి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ రాజా రెడ్డి, సిబ్బంది కోటయ్య, లత, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లిలో ఘనంగా ఎస్ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభం

- ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి
- ప్రముఖ సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి



కురబలకోట , మార్చి 8,మనం న్యూస్ : మదనపల్లి పట్టణం, సిటిఎం రోడ్డులో ఆదివారం ఎంతో వైభవంగా, ఘనంగా ఎస్ఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా, క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రముఖ సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి, ఎమ్మెల్యే షాజహాన్ భాష, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు,మున్సిపల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి, జనసేన పార్టీ రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రాందాస్ చౌదరి,తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు,పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి చల్లా బాబు రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ జంగాల శివరాం రాయల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరిని చూసేందుకు వందలాది మంది హాజరు కావడంతో సిటిఎం రోడ్డు స్తంభించింది. కొత్త సందడి నెలకొంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ షాపింగ్ మాల్ ను సందర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ షాపింగ్ మాల్ ప్రముఖ వస్త్ర దుకాణంగా పేరు పొందింది. మదనపల్లిలో 15వ బ్రాంచ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో షాపింగ్ మాల్ డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, భవన యజమాని డాక్టర్ చంద్రమోహన్ శెట్టి, టిడిపి నాయకులు మహబూబ్ ఖాన్ బండి అమర, శ్రీకాంత్ రమేష్ నాగార్జున విష్ణు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ లక్ష్మణ విగ్రహ ప్రతిష్ట





మనం న్యూస్ సదుం మార్చి 8: అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండల పరిధిలోని 79 ఏ చింతమాకుల పల్లె పంచాయతీ కారెవాండ్లపల్లె లో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారాముల ఆలయంలో ఆదివారం శ్రీ సీతారామ లక్ష్మణ పంచలోహ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అర్చకులు శివకుమార్ శాస్త్రి బృందం చే ప్రతిష్ట హోమాలు, కలా హోమం ,నాడీ సంధానం, ప్రాణ ప్రతిష్ట, గోవు పూజ దర్శనం, అష్ట బలి మహా పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం కుంభాభిషేకం జరిపించారు. చివరలో విశేషంగా అలంకరించి మహా మంగళహారతి ఇచ్చారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండుగ నిర్వహించారు. అదేవిధంగా ఉదయం నుంచి రాత్రి వరకు నిరంతరాయంగా అన్నదానం ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన చైర్మన్ గా వినోద్ రాయల్ ప్రమాణ శ్రీకారం



తిరుపతి, మార్చి08,మనం న్యూస్: తిరుపతి కొత్త వీధి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయం నూతన చైర్మన్ గా నియమితులు కావడం, నిజంగా గ్రామానికి గర్వకారణం. చిన్న గ్రామం నుండి సున్నితమైన పట్టుదల, నిబద్ధత, సమగ్ర దృష్టితో ఈ ముఖ్యమైన పదవిని పొందిన ఆయన, భక్తుల, దేవాలయ అభివృద్ధి, సమాజ సేవల్లో అపార కృషి మరియు నాయకత్వ సామర్థ్యాన్ని చూపిస్తారని విశ్వాసం. వినోద్ రాయల్ ఈ విజయం,తన స్వంత గ్రామమైన పెళ్లకూరు మండలం, చెన్నప్పనాయుడుపేట గ్రామంలోని ప్రతిభావంతుల యువతకు ప్రేరణగా నిలుస్తుంది.ఈ కార్యక్రమం లో చెన్నప్ప నాయుడుపేట వాసులు,కూటమి ప్రభుత్వ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించాలన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కాటప్పగారి పల్లి పంచాయతీ నూతన కమిటీ అధ్యక్షులుగా పి. రెడ్డి వరప్రసాద్.





బంగారుపాళ్యం మార్చి 8. మనం న్యూస్: చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, కాటప్పగారి పల్లి పంచాయతీకి చెందిన పి.రెడ్డి వరప్రసాద్ (ఎగువ ఎద్దుల వారిపల్లి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పంచాయతీ కమిటీ నందు గ్రామ కమిటీలో అందరి సమక్షంలో శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మాజీ సర్పంచ్ పాల్యం చిరంజీవి తెలియచేశారు. ఎన్నికైన సందర్భంగా, పూతలపట్టు నియోజకవరం మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, పాల ఏకరి రాష్ట్ర సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా లను కలసి వీరందరికీ శాలువాలతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రెడ్డి వరప్రసాద్ మాట్లాడుతూ, తనకు వచ్చిన ఈ సదా అవకాశాన్ని వైఎస్ఆర్సిపి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని, పంచాయతీ ప్రజలను కలుపుకొని ప్రతి ఒక్క కార్యకర్త కొరకు అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుల వారిలో యూత్ అధ్యక్షులుగా ఇ.బాలాజీ (ఎద్దుల వారి పల్లి ) ఎస్సీ విభాగ అధ్యక్షులుగా పి గంగాధరం. (ఎద్దుల వారి పల్లి ) రైతు విభాగం అధ్యక్షులుగా ఇ.విజయ్ కుమార్ (ఎద్దుల వారి పల్లి) మహిళ విభాగం అధ్యక్షురాలిగా టి. భువనేశ్వరి (దిగువ ఎద్దుల వారి పల్లి) సోషల్ మీడియా అధ్యక్షులుగా జి. మోహన్ బాబు (ఎగువ ఎద్దుల వారి పల్లి) వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. వీరిని మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్, రాష్ట్ర పాలయకరి సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా అభినందిస్తూ రాబోవు రోజుల్లో వైయస్సార్ సిపి పార్టీ కోసం శాయశక్తుల కృషి చేస్తూ పంచాయతీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని వైయస్సార్సిపి పార్టీ విజయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. త్వరలో బంగారుపాలెం వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్ రామచంద్రారెడ్డి, మండల ఎంపీపీ వైస్ ఎంపీపీ లను, త్వరలో కలవనున్నట్లు రెడ్డివరప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర పాలయకరి సంఘ అధ్యక్షులు ఎంబి కుమార్ రాజా కాటప్పగారి పల్లి పంచాయతీ నుండి వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు యువత పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్



శ్రీకాళహస్తి, మార్చి 8, మనం న్యూస్:ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని విశాఖపట్నం మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, IAS ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బీకే వెంకటేశులు ఆయనను ఆలయ మర్యాదలతో సాదరంగా ఆహ్వానించి అంతరాల దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం వేద పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రోటోకాల్ ఏఈఓ మోహన్, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, ఏపీఆర్ఓ రవి తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి మూడు రోజులు పాటు వారపు సంతలో అభిషేక పండుగలు



కార్వేటినగరం.మార్చి 8. మనం న్యూస్.కార్వేటి నగరం బీసీ కాలనీ బాలగుంట వద్ద ఉన్న బెతెల్ షారోన్ చర్చి వారి ఆధ్వర్యంలో రాజకుమార స్వామి రాజా వారపు సంత ఆవరణంలో నేటి నుంచి మూడు రోజులపాటు 22వ అభిషేక పండుగలు నిర్వహించినట్లు పాస్టర్ ఆశీర్వాదం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారపు సంతలో జరిగే మూడు రోజులు పాటు అభిషేక పండుగలకు బెంగళూరుకు చెందిన జోసెఫ్ వేన్ మానుయేల్, జాన్ ఫిలిప్ మానుయేల్, చెన్నైకి చెందిన థామస్ చాకో ఆధ్వర్యంలో పండుగలు నిర్వహించినట్లు ఈ కార్యక్రమానికి విశ్వాసకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పాస్టర్ ఆశీర్వాదం తెలిపారు

## మహాకుంభాభిషేక మహోత్సవంలో మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు



తొట్టంబేడు, మార్చి8,మనం న్యూస్: తొట్టంబేడు మండలం,పొయ్య గ్రామంలో శ్రీ సీతారామ మందిరం మహాకుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దంపతులు. ముందుగా వారికి ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు మరియు ఆయన సతీమణి ఎంపీపీ నిర్మలమ్మ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పొయ్య గ్రామస్తులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.